క్లుప్తంగా

నేడు కాంగ్రెస్ నాయకుల ప్రచారం

దుమ్ముగూడెం/చర్ల: దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పర్యటించనున్నారని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, నల్లపు దుర్గాప్రసాదరావు తెలిపారు. మండల కేంద్రాల్లో సోమవారం వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ.. భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కోసం జరిగే ప్రచారంలో భట్టి, పొంగులేటి, తుమ్మల పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశాల్లో జెడ్పీటీసీ ఇర్పా శాంత, నాయకులు బైరెడ్డి సీతారామారావు, బత్తుల శోభన్‌బాబు, సుధాకర్, పూజారి చూరిచంద్రరావు, గొంది బాలయ్య, తెల్లం హరికృష్ణ, తోట మల్ల సంగీతరావు, కనుబుద్ది దేవా, కనుక గోపాలకృష్ణ, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రవికుమార్, మురళీకృష్ణ, సురేష్‌కుమార్, పుల్లారావు, వరప్రసాద్, సంతోష్‌కుమార్, బట్టా బాలకృష్ణ, మేడి రమేష్, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, సీతారామరావు, గొంది బాలయ్య,శోభన్‌బాబు, హరికృష్ణ, దేవా, సందీప్‌రెడ్డి, సంగీతరావు పాల్గొన్నారు.

జీపీ కార్యాలయం ఎదుట మహిళ దీక్ష

అశ్వాపురం: ఇంటి నంబర్ సమస్య పరిష్కరించాలని ఎంతో కాలంగా తిరుగుతున్నామని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామానికి చెందిన మహిళ కట్ల సామ్రాజ్యం సోమవారం పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టింది. మహిళ దీక్షపై పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌ను వివరణ కోరగా ఇంటి నంబర్‌పై వారి కుటుంబసభ్యుల మధ్య వివాదం జరుగుతోందని ఇరు పక్షాల వారు మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవాలని సూచించామన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం చెపుతాం

మణుగూరు టౌన్: కొట్లాడి స్వరాష్ట్రం సాధించిన తమను పక్కనబెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని పినపాక నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు తీర్మాణం చేశారు. సోమవారం పట్టణంలోని డీవీ ఫంక్షన్ హాల్‌లో వలసాల వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తమకు కనీసం గుర్తింపుకార్డు కూడా లేకపోవడం ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గౌరవం అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించి ఆ పార్టీ పినపాక నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గుండ్ల వెంకటేశ్వర్లు, ఆర్.మధుసూదన్‌రెడ్డి, సుధాకర్, రామారావు, గాండ్ల సురేశ్, మెరుగు రవీందర్, రజిని, రాబిన్, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల సందర్శన

అశ్వారావుపేటరూరల్: ప్రొఫెసర్ జయశంకర్ సార్ వ్యవసాయ కళాశాలను సోమవారం స్థానిక వీకేడీవీఎస్ రాజు డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ విద్యార్థులకు వ్యవసాయ విద్య, అవశ్యకత, ఆ తర్వాత అందే అవకాశాలు గురించి వివరించారు. వర్మికంపోస్టు, పుట్ట గొడుగులు, వాన పాముల పెంపకం, చిరు ధ్యాన్యాలతో సాగు చేస్తున్న పప్పు దినుసుల పంటను సందర్శించగా ఆయా ప్రొఫెసర్లు వారికి సమగ్రంగా వివరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీ శేషు బాబు, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు టి శ్రావణ్ కుమార్, నాగాంజలి, దీపక్‌రెడ్డి, సిబ్బందిసమీన, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక శోభ



భద్రాచలంఅర్బన్: గోదావరి ఒడ్డున స్నానాలు ఆచరిస్తూ పూజలు చేస్తున్న భక్తులు

భద్రాచలంఅర్బన్: కార్తీక మాసం తొలి సోమవారాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని శివాలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలో గోదావరి నదిలో మహిళలు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం నది ఒడ్డున దీపాలను వెలిగించి, పూజలు నిర్వహించారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణంలోని కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, ఆలయంలో దీపాలను వెలిగించారు. స్వామి వారికి నిర్వహించిన అభిషేకాలు పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండలంలో ఆలయాల్లో సందడి నెలకొంది. చంద్రుగొండలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో పుట్టల్లో పాలు పోసి పూజలు చేశారు.

దుమ్ముగూడెం : మండలంలోని నర్సాపురం గ్రామంలో గల ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచలేశ్వర ఆలయంలో ఆలయ వ్యవస్థాకులు శివనాగ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చంద్రుగొండ : పుట్టలో పాలుపోస్తున్న మహిళలు



అన్నపురెడ్డిపల్లి: దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..



పినపాక: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు



బూర్గంపాడు: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ పినపాక అభ్యర్థి రేగా

పినపాక: ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని బీఆర్ఎస్ పినపాక అభ్యర్థి, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. మండలంలో సోమవారం ముమ్మర ప్రచార నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో రేగా కాంతారావు కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గురిజాల గోపి, ఎంపీటీసీ పోరెడ్డి విజయలక్ష్మీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్, కొండబాబు, లక్ష్మయ్య, రవిశేఖర్‌లతో పాటు వెయ్యి కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) పాల్గొన్నారు.

రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ మండల పరిధిలో నాయకులు, ప్రచారం నిర్వహించారు. రామానుజవరం గ్రామంలో మండల అధ్యక్షులు ముత్యం బాబు నాయకులు ఉన్నారు.

రేగా కాంతారావును గెలిపించాలని బీఆర్ఎస్ కార్మిక సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి రాము కార్మికులకు పట్టణంలోని తెలంగాణ కోల్ భవన్‌లో కోల్ ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికులు, టిప్పర్ యూనియన్, మెకానిక్ సంఘం సభ్యులతో జరిగిన సమావేశంలో కోరారు. నాయకులు ఎస్‌కె.మౌలానా, గంగపురి నారాయణ, పాయం నరసింహారావు, నాదెండ్ల శ్రీను, ముస్తాఫా, కార్యదర్శి మోహన్, కనకయ్య పాల్గొన్నారు.

బూర్గంపాడు: అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు సోమవారం సారపాకలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, శంకర్‌రెడ్డి, గొనె దారుగా తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని బట్టీలగుంపులోబీఆర్ఎస్ ఎస్సీ సెల్ పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్ ప్రచారం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమం..

- కాంగ్రెస్ పినపాక అభ్యర్థి పాయం

గుండాల: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నా, అభివృద్ధి చెందాలన్నా.. సంక్షేమ పథకాలు అందాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, ఓటేసి తనను గెలిపించాలని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, వివిధ పంచాయతీ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకోసమే ఆరుగ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రజలను అమలు కానీ హామీలు ఇస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ వచ్చిందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి అనేక పథకాలతో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, తాగునీరు, సాగునీరు అనేక రకాల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంతంలో గత ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడే రోడ్లు, భవనాలకు ప్రణాళికలు పంపగా, నిధులు మంజూరు అయ్యాయన్నారు. నాడు వైఎస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు అందాయని, మళ్లీ అలాంటి పాలన తెలంగాణలో రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. అవినీతి పాలనకు స్వస్తి పలకాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండాల, ఆళ్లపల్లి మండలాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టా విజయ్‌గాంధీ, ఎస్‌కె.ఖదీర్, ముత్యమాచారి, కల్తి క్రిష్టారావు, ఈసం పాపారావు, దారా అశోక్, కిరణ్, తాళ్లపల్లి వెంకన్న, రాంనర్సయ్య, రమేష్, వాగబోయిన రమేష్, షాహెద్, ఇల్లందుల అప్పారావు, నర్సింహవులు, మధు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న పాయం

ఇంటి వద్దకే పోలింగ్ సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం వయో వృద్దులు, దివ్యాంగ ఓటర్లు తమ ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసిందని స్థానిక రిటర్నింగ్ అధికారి పర్సా రాంబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేందుకు మొత్తం 174 మంది ఓటర్లు దరఖాస్తులు చేసుకున్నారని, నేడు(మంగళవారం), అలాగే 22న పోలింగ్ సిబ్బంది ఆయా ఓటర్ల ఇళ్లకు వస్తారని తెలిపారు. పోలింగ్ సిబ్బంది వచ్చే సమయంలో అందుబాటులో ఉండి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'హోమ్ ఓటింగ్'పై సమీక్ష

మణుగూరు రూరల్: హోమ్ ఓటింగ్ ప్రక్రియపై మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ సిబ్బంది, అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22న 80 ఏళ్ల పైబడిన వృద్ధుల ఇళ్లకు వెళ్లి వారితో ఓటింగ్ చేపట్టనున్నట్లు అధికారి తెలిపారు. హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారంతా ఆ రోజున ఇంటివద్దనే ఉండి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి, సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో ప్రతీక్‌జైన్ అధికారులు

ఓటు ప్రాధాన్యతపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మణుగూరు రూరల్: కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత, సీ విజిల్ యాప్‌పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి బృంద లీడర్ పాగి వెంకన్న, యంగల కుమారి, బొమ్మెర ముత్యం, గోవింద గురువర్యు, నకిరికంటి వెంకటేశ్వర్లులు ప్రదర్శనలతో ఎలాంటి ప్రలోభాలకు, గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం అధికారులు విద్యార్థులతో ఓటు ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ ఎం.చంద్రమౌళి, ఎంపిఓ పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ బి శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయంలో గోపూజ

భద్రాచలంఅర్బన్: భద్రాద్రి శ్రీకృష్ణ దేవాలయంలో గోపాష్టమి సందర్భంగా సోమవారం గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో గోవుని పూజించి సత్కరించారు. ఆలయ అర్చకులు ఏఎల్ఎన్ ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

చంద్రుగొండ : పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి చేశానని అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం పర్యటించి ఎన్నికల ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, ఎస్డీ రసూల్, గాదే లింగయ్య, భూపతి శ్రీనివాసరావు, నల్లమోతు వెంకటనారాయణ, సత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని..

అన్నపురెడ్డిపల్లి: సీపీఎం అశ్వారావుపేట అభ్యర్థి పిట్టల అర్జున్‌ను గెలిపించాలని మాజీ ఎంపీ మిడియం బాబూరావు మండలంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రచారం చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్, జిల్లా నాయకులు నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం, మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, రాంచరణ్, సత్యనారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు..

అశ్వాపురం: బీజేపీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొడియం బాలరాజు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షుడు తాటిపాముల అయిలయ్య, పొడియం జ్యోత్స్న, సారయ్య, కల్లూరి రామారావు, కోలా భాస్కర్, వెంకటరెడ్డి, రాములు, లింగారెడ్డి, కృష్ణకుమారి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల: మండలంలో పొడియం బాలరాజును గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. న్యూడెమోక్రసీ అభ్యర్థి ఈసం క్రిష్ణ గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు.

చర్ల రూరల్: భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించాలని మహిళలు మండలంలో ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి, అమ్మాజి, సుజాత, వరలక్ష్మి, సాగరిక పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) నాయకులు..

బూర్గంపాడు: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి ఈసం కృష్ణ గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ ప్రచారం నిర్వహించారు. నాయకులు పెద్దగొని ఆదిలక్ష్మీ, సున్నం భూలక్ష్మీ, రాధ, కొమరం సత్తెన్న, కొండలరావు, రవి, వైఎస్ రెడ్డి, ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

ములకలపల్లి: అశ్వారావుపేట నియోజకవర్గ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఎమ్మెల్యే అభ్యర్థి కల్లూరి కిషోర్ గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో కోరారు. లక్ష్మణ్, ముద్దా భిక్షం, నూపా భాస్కర్, రాము, డివిజన్ కార్యదర్శి ప్రభాకర్‌రావు, పద్మ, ఎంపీటీసీలు నూపా సరోజిని, మడకం విజయ, ఎలకం చలమన్న, లక్ష్మణరావు పాల్గొన్నారు.

మద్దతు కోరిన తుడుందెబ్బ..

అదేవిధంగా తనను గెలిపించాలని తుడుందెబ్బ పినపాక అభ్యర్థి కోడం వెంకటేశ్వర్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మద్దతు కోరారు. ఈ మేరకు తమ మద్దతు తెలియజేస్తున్నామని సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వీసి దొర తెలిపారు. మండలాధ్యక్షుడు పూణెం రమణబాబు, సత్యనారాయణ, రాజేశ్వరరావు, నాగరాజు, మల్లయ్య, రమేష్, భరత్, వినోద్‌కుమార్, వేణుకుమార్ పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

అశ్వారావుపేటరూరల్: బీజేపీ-జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన పార్టీ నియోజకర్గ ఎన్నికల పరిశీలకులు చాగంటి మురళీకృష్ణ ప్రారంభించారు. ఉమ్మడి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న ముయ్యబోయిన ఉమాదేవిను గెలిపించాలని కోరారు.

Format C-1
(for Candidate to publish in Newspapers,TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and Address of Candidate : KANTHA RAO REGA
H.No. 1-115, KORNUPALLI, SAMATH BHATTUPALLI KARAKAGUDEM MANDAL, BHADRADRI KOTHAGUDEM-507 117.

Name of Political Party : BHARAT RASHTRA SAMITHI
Name of Election: GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY -2023
***Name of Constituency : 110- PINAPAKA (ST)**

I, KANTHA RAO REGA (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and Date	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Judical First Class Magistrate of Court at Manuguru	P.O.R. No.46/3 Forest Range Officer Edulla Bayyaram	-PENDING-	U/s.20(1) (c) (ii) (iii) (x) of AP Forest Act 1967 The Forest range officer has made false allegations and clearly mentioned the officence of the case as illegal damage of plants and illegal ploughing in R.F. Kalvala Nagaram

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of Order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
-NA-	-NA-	-NA-	-NA-

*In the case of election to Council of States or Election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

KANTHA RAO REGA
Bharat Rashtra Samithi (BRS) Party
110-Pinapaka Assembly Constituency

గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా..



దమ్మపేట: పార్టీలో చేరిన వారితో జారే



దమ్మపేట: ప్రచారంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

- కాంగ్రెస్ అశ్వారావుపేట అభ్యర్థి జారే

చంద్రుగొండ : గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ అన్నారు. మండలంలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ముందుగా మద్దుకూరు గ్రామశివారులోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేసి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దామరచర్ల, సీతాయిగూడెంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రధాన సాగునీటి వనరైన వెంగళరాయసాగర్ అలుగుకు గండిపడి నాలుగేళ్లయిన తట్టమట్టి పోయలేదని విమర్శించారు. ప్రజాసేవకే అంకితమైన తను ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ప్రచారంలో నాయకులు ఎంపీపీ బాణోత్ పార్వతి, భోజ్యా నాయక్, కృష్టారెడ్డి, సారేపల్లి శేఖర్, రమణ, బడుగు కృష్ణవేణి, శంకర్, ఎండి.అన్వర్, వసీం పాల్గొన్నారు.

జారే సమక్షంలో చేరికలు..

దమ్మపేట: మండలపరిధిలోని మందపల్లి ప్రకాశ్‌నగర్ కాలనీకి చెందిన 40 కుటుంబాలు జారే ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జారే మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉండి, వారి యోగ క్షేమాల్లో పాలు పంచుకొంటానని హామీ ఇచ్చారు. నాయకులు పర్వతనేని ప్రసాద్, ముళ్లపూడి వెంకటరమణ, అజీమ్, చీరిని వెంకయ్య, అడపా రాంబాబు, నల్లగుళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ములకలపల్లి: జారె ఆదినారాయణను గెలపించాలని కోరుతూ పార్టీశ్రేణులు పూసుగూడెం జీపీల్లో పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సీతాయిగూడెం సర్పంచ్ కారం సుధీర్, ములకలపల్లి ఉపసర్పంచ్ శనగపాటి అంజి, మేకల రాజేశ్, పర్సిక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: జారె ఆదినారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ అన్నారు. మండల కేంద్రంలో నామవరం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పర్సా వెంకటేశ్వర్లు, భీముడు, రాము, రాజు పాల్గొన్నారు.